# పేదలకు వరం.. అరుంధతి కల్యాణ మండపం



మహాత్మానగర్‌లో ప్రారంభించిన కల్యాణ మండపం వద్ద ఎమ్మెల్యే రసమయి, దళిత నాయకులు (ఫైల్)

- రాష్ట్రంలోనే ప్రత్యేకంగా మానకొండూర్ నియోజకవర్గంలో నిర్మాణం
- ప్రైవేటుకు దీటుగా వసతులు
- హర్షం వ్యక్తం చేస్తున్న దళితులు

తిమ్మాపూర్, అక్టోబర్ 29: పెండ్లి అనేది జీవితానికి మర్చిపోని అనుభూతి. అది ఎవరి తాహతుకు తగ్గట్టు వారు గొప్పగా జరుపుకొనే మధురమైన ఘట్టం. ఒకప్పుడు ఎవరి ఇంటి ముందు వారు పెండ్లి చేసేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. మారుతున్న కాలానుగుణంగా అందరూ కల్యాణ మండపాలకే మొగ్గు చూపుతున్నారు. కానీ అందరికీ రూ.వేలల్లో ఖర్చు పెట్టి పెండ్లి చేసే తాహతు ఉండదు. అలాంటి వారి కోసం ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 'అరుంధతి కల్యాణ వేదిక'ల పేరిట మండపాలను నిర్మించి ప్రారంభించారు.

మానకొండూర్ నియోజకవర్గంలో తిమ్మాపూర్, శంకరపట్నం, బెజ్జంకి మండలాల్లో నూతన కల్యాణ వేదికలు నిర్మించగా.. మానకొండూర్ మండలం లింగాపూర్‌లో గతంలోనే ఉన్న మండపానికి నిధులు మంజూరు చేసి ఆధునీకరించారు. తిమ్మాపూర్ మండలంలో రూ.90లక్షలతో, బెజ్జంకి మండలంలో రూ.2.10కోట్లతో, శంకరపట్నం మండలంలో రూ.50లక్షలతో నిర్మించారు. అలాగే మానకొండూర్ మండలం లింగాపూర్‌లో గతంలోనే ఉన్న మండపానికి రూ.20లక్షలు మంజూరు చేసి అధునాతనంగా తీర్చిదిద్దారు. అలాగే ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాల్లో సైతం నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.

## ప్రైవేట్‌కు దీటుగా..

సాధారణంగా ప్రభుత్వ భవనం, హాల్ అనగానే ఏదో సాదాసీదాగా ఉంటుంది. కానీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దళితులు పెండ్లి చేసుకునేందుకు అరుంధతి కల్యాణ మండపాలు ప్రత్యేక నిధులతో ఏర్పాటు చేయించడంతో పాటు ప్రైవేటు ఫంక్షన్ హాల్స్ కంటే మెరుగ్గా నిర్మాణాలు చేశారు. వసతులు, నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా వాటిని తీర్చిదిద్దారు.

## వసతులు ఇలా..

అరుంధతి కల్యాణ మండపంలో కల్యాణ వేదిక, కింద అతిథులు కూర్చునేందుకు స్థలం, భోజనాల ఏర్పాటుకు గది, నీటిసౌకర్యం, పెళ్లికొడుకు, పెళ్లి కూతురు ఉండేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేశారు. కల్యాణమండపం చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసి ఆవరణ మొత్తం సీసీ వేయించారు. దీంతో ఎక్కువ మంది అతిథులు వస్తే బయట భోజనాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. కల్యాణ మండపాలు ఇటీవలే ప్రారంభం కాగా.. నిర్వహణకు ఓ కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఆ కమిటీ ఆధ్వర్యం లోనే నిర్వహణ చేయనున్నారు.

## దళితుల హర్షాతిరేఖాలు..

ప్రస్తుతం చిన్నపాటి ఫంక్షన్ హాల్‌లో పెండ్లి చేయాలన్నా కనీసం రూ.30వేల నుంచి వసతులను బట్టి రూ.లక్షల్లో రేటు ఉన్నాయి. చాలా మంది ఫంక్షన్ హాల్‌కు ఖర్చు పెట్టడానికి ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఎక్కడా లేని విధంగా మానకొండూర్ నియోజకవర్గంలో కల్యాణ మండపాలు నిర్మాణం జరుగడంతో దళితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు రూ.వేలల్లో ఖర్చు తప్పించిన ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్‌కు ఆడబిడ్డల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.


ఇల్లంతకుంట: దాచారంలో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, అక్టోబర్ 29 : రాష్ట్రంలో బీఆర్ఎస్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రం తోపాటు కందికట్కూర్, దాచారం, వల్లంపట్ల, రంగపేట గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి జరిగిందన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేసింది ప్రజల కోసం చేసిందేమీలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారం అవుతుందన్నారు. ప్రజలు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపెల్లి వేణురావు, సర్పంచులు కూనబోయిన భాగ్యలక్ష్మి, పుల్సం పరశురాం, కేతిరెడ్డి అనసూయ, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, ఉప సర్పంచ్ సాదుల్, నాయకులు కూనబోయిన బాలరాజు, కేవీఎన్ రెడ్డి, వాడె సంజీవ రెడ్డి, రాజు, ఉస్మాన్, భాస్కర్, రాములు, శ్రీనివాస్, శంకర్, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ మధు పాల్గొన్నారు.

# ఆదర్శ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా చెరుకు శివకుమార్


ఎన్నికైన నూతన సభ్యులతో యూత్ క్లబ్ సభ్యులు

శంకరపట్నం, అక్టోబర్ 29: కేశవపట్నం ఆదర్శ యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా చెరుకు శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదర్శ యూత్ గౌరవాధ్యక్షుడు, ఎంపీటీసీ ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా చెరుకు శివకుమార్, ప్రధాన కార్యదర్శులుగా బొంగోని అభిలాష్, గుర్రం వంశీ, ఉపాధ్యక్షులుగా రావుల సుధీర్, బొంగోని శ్రీకాంత్, మొలంగూరి శ్రీధర్, మణిసాయి, కోశాధికారిగా తోట అరవింద్, కార్యదర్శులుగా ఆనంద్, రాకేశ్, రెడ్డి ప్రణీత్, గుర్రం అభిరాం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఏనుగుల అనిల్, యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బొంగోని అభిలాష్‌ను సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు వంగోజు సంపత్, ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పర్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 29: మండలంలోని పర్లపల్లి గ్రామంలో కరీంనగర్‌కు చెందిన శ్రీ దీపిక హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని దాదాపు 200 మందికి హాస్పిటల్ ఎండీ వెంకటేశ్వర్లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదాడి భారతి, ఎంపీటీసీ ముప్పిడి సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజేశ్, నీరుమల్ల శంకర్, శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.


శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుల బృందం


తిమ్మాపూర్ రూరల్: మన్నెంపల్లిలో కరపత్రాలు పంచుతున్న నాయకులు


తిమ్మాపూర్: నుస్తులాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు


గన్నేరువరం: హన్మాజీపల్లిలో ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ నాయకులు

# విస్తృతంగా బీఆర్ఎస్ ప్రచారం

శంకరపట్నం, అక్టోబర్ 29: బీఆర్ఎస్‌కు మద్దతుగా పార్టీ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం మండలంలోని తాడికల్, కరీంపేట్, కేశవపట్నం, మక్త, ఎరడపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్‌ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే తన పదవీ కాలంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాండ్ల తిరుపతయ్య, ఉప సర్పంచ్ హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు నెలవేని మహేశ్, మేకల కుమార్, బొజ్జ కోటిలింగం, బుద్దార్థి సంపత్, గుర్రం శ్రీకాంత్, పార్థసారథి, బొజ్జ రవి, సత్యం, క్రాంతి, వెంగల ప్రవీణ్, మొలుగూరి శ్రీనివాస్, కుమార్, వీరస్వామి, సత్యం, మహిళలు పాల్గొన్నారు.

**మన్నెంపల్లిలో..**

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 29: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నుస్తులాపూర్‌లో..**

తిమ్మాపూర్, అక్టోబర్ 29: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ గెలిస్తేనే నుస్తులాపూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానిక సర్పంచ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ గ్రామస్తులకు స్పష్టం చేశారు. ఆదివారం గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రసమయి బాలకిషన్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను గెలిపిస్తేనే.. సీఎం కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


శంకరపట్నం: తాడికల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయికి మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

**హన్మాజీపల్లిలో..**

గన్నేరువరం, అక్టోబర్ 29: హన్మాజీపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు కరపత్రాలను అందజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.